



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com


ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 15, జూన్, 2025


యుపీఎస్సీ సీఏపీఎఫ్ ఎగ్జామ్‌లో 256 ర్యాంక్ సాధించిన వరప్రసాద్...

# సెంట్రల్ డీఎస్పీగా మేకలతండా గ్రామ యువకుడు





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి జూన్ 14)మండలంలోని మేకల తండా గ్రామానికి చెందిన యువకుడు బానోతు లక్ష్మీ వరప్రసాద్ సెంట్రల్ డీఎస్పీ పోస్ట్ కు ఎంపికయ్యారు.యూపీఎస్సీ నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్ లో 256 వ ర్యాంక్ సాధించి సీఐఎస్ఎఫ్ సెంట్రల్ డీఎస్పీగా సెలెక్ట్ అయ్యారు. కాంగ్రెస్ నేత వైరా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు భానోత్ రామ్మూర్తి -విజయ దంపతుల కుమారుడైన లక్ష్మి వరప్రసాద్, కారేపల్లి హెూలీఫెయిత్ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో డిగ్రీ పూర్తి చేసి,సోషియాలజీలో పీజీ చేశాడు. యు.పి.ఎస్.సి నిర్వహించిన సీఏపీఎఫ్ ఎగ్జామ్‌లో ప్రతిభ కనపర్చి సెంట్రల్ డిఎస్పీగా ఎంపికైనాడు.

2లో



- పర్యవేక్షణ లోపమా...???
- పట్టించుకునే వారే కరువయ్యారా...??

# "నిఘా నేత్రాలు" నిద్రపోతున్నాయా..!?

కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)- నేరాలకు...చోరీలు ...అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారు తాము ఎప్పటికీ పోలీసులకు దొరకమని... తమను పోలీసులు పట్టుకోలేరనే రకమైన అహంభావం ఉంటుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాలకు పాల్పడేవారు కొత్తకొత్త దారులను వెతుక్కుంటూ వెళ్తూ పోలీసులకు సవాల్ విసురుతూనే ఉంటారు. ఇలాంటి సమయంలోనే సంఘటన జరిగిన దగ్గర నుంచి నిందితులను అదుపులోకి తీసుకొని సరైన సాక్ష్యాధారాలను సేకరించి వారిని కోర్టు ముందు ప్రవేశపెట్టడం పోలీసుల విధుల్లో అత్యంత క్లిష్టమైన పని.

2వ పేజీలో...





# రాజీమార్గమే రాజమార్గము

- లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకున్న కేసులకు శాశ్వత పరిష్కారం.... జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్
- లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ఖమ్మం, సూర్య లీగల్ న్యూస్ జూన్ -14 : లోక్ అదాలత్ లో కేసును ఇరుపక్షాలు రాజీ చేసుకుంటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని, అంతిమ తీర్పుపై ఎటువంటి అప్పీల్ కు అవకాశం వుండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు.

2లో





## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)- శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు, 420 వాగ్దానాలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు డిమాండ్ చేసారు.

2వ పేజీలో...

## నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం..?

- అర్ధాంతరంగా బలవుతున్న ప్రాణాలకు బాధ్యులేవరు...?
- విధుల్లో అలసత్వం ప్రదర్శించిన జిజిహెచ్ ఎలక్ట్రీషన్స్ పై చర్యలేవు..?


సూర్య

గడి గడీకి కరెంటు కట్టు...

3లో

కొత్తగూడెం ఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్) - కోట్లు పోసిన కొనలేనిది ఈ విశ్వంలో ప్రాణం ఒక్కటే... మరణం అనేది ఎప్పుడూ, ఎలా, ఎందుకు వస్తుందో ఎవరు చెప్పలేరు. ఆకలి కలిగితే అమ్మ ఎలా గుర్తొస్తారో, అనారోగ్య పాలైతే వైద్యులే గుర్తొస్తారు. అనుకోని పరిస్థితుల్లో అనారోగ్య కారణంగా దవాఖానాలకు వెళ్లే ప్రజలకు బాసటగా, భరోసాగా ఉండేది ప్రత్యక్ష దైవాలైన డాక్టర్లు మాత్రమే. వైద్యో నారాయణ హరి అన్న వచనానికి అర్థం ఈ వైద్యులే.

# సెంట్రల్ డీఎస్పీగా మేకలతండా గ్రామ యువకుడు

మొదటి పేజీ తరువాయి

ఇద్దరు కూతుళ్లను ఎంబిబిఎస్ చదివించి, కుమారుడిని కూడా ఉన్నత చదువులు చదివించి సెంట్రల్ డిఎస్పిగా ఎంపికయ్యేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు బానోతు విజయ-రామ్మూర్తి నాయక్ దంపతులను కారేపల్లి మండల వాసులు అభినందనలు తెల్పుతూ లక్ష్మీ వరప్రసాద్ కు శుభాకాంక్షలు తెల్పుతున్నారు. మేకలతండాలో పండుగ వాతావరణం నెలకొంది. అభినందించిన దయాకర్ రెడ్డి మండలంలోని మేకల తండా గ్రామానికి చెందిన సెంట్రల్ డీఎస్పీ ఎంపికైన బానోత్ లక్ష్మి వరప్రసాద్ ను రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు.మంత్రి క్యాంప్ కార్యాలయంలో లక్ష్మి వరప్రసాద్ అతని తండ్రి బానోత్ రామ్మూర్తి నాయక్ లకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు,బానోత్ రూప్లానాయక్,తొగరు శ్రీను ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం


మొదటి పేజీ తరువాయి





శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన అస్తవ్యస్తమని సీతారామ ప్రాజెక్టు నీళ్ల విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పూర్తి అన్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లా రైతులకు, జిల్లా ప్రజానీకానికి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రానున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కెసిఆర్, కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి బదలాం చేయాలని చూస్తున్నారన్నారు. కేటీ ఆర్ కి రెండవసారి ఏసిబి నోటీసులు ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా కెసిఆర్, కేటీఆర్ లను ఎవరేమీ చేయలేరన్నారు తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, భద్రాచలం ఇంచార్జి రామకృష్ణ, గ్రంధాలయం జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ పార్టీ కార్యచరణ గురించి మాట్లాడారు.కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు అందరూ పార్టీ భవిష్యత్ కార్యక్రమాల గురించి పలు అభిప్రాయాలూ వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవలే కాలంలో అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ అకాల మృతి చెందిన పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కి, అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మృతిచెందిన వారందరికీ శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా మహా లక్ష్మి, పార్టీ అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, ఐదు నియోజకవర్గాల ముఖ్యనాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, అన్ని మండలాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దాసరి వీరయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన వేల్పుల



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండలంలోని కాకర్ల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన దాసరి వీరయ్య పార్థివ దేహానికి తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు పూలమాలవేసి నివాళులర్పించారు.దాసరి వీరయ్య కాకర్ల గ్రామంలో పోస్ట్ మెన్ గా పనిచేసారని,మండల ప్రజలకు సుపరిచితులైన ఆయన అనారోగ్యంతో మరణించడం బాధాకరమని నరసింహారావు పేర్కొన్నారు.వీరయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళు లర్పించిన వారిలో మంద దేవేందర్,రాసబంటి వెంకన్న, నర్సయ్య, దాసరి నాగయ్య, రవికుమార్, దొంతుల వీరయ్య తదితరులు ఉన్నారు.

# రాజీమార్గమే రాజమార్గము





మొదటి పేజీ తరువాయి

శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జ్ కె. ఉమా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. రాజగోపాల్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సివిల్, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలని, ఎటువంటి రుసుము, సమయం వెచ్చించాల్సిన అవసరం లేదని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సత్వర పరిష్కారమే కాకుండా ప్రీ లిటిగేషన్ (భార్య భర్తల కేసులు, డబ్బు సంబంధించిన కేసులు, సివిల్ తగాదాలు) కూడా పరిష్కారం అవుతాయని అన్నారు. చెక్ బౌన్స్ కేసులు చర్చల ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. మోటార్ వాహన ప్రమాద కేసులు, అక్క చెల్లెళ్ళు, అన్నదమ్ముల కేసులు, భార్య భర్తల మధ్య వివాద కేసులను లోక్ అదాలత్ ద్వారా సెటిల్మెంట్ చేసుకోవాలని అన్నారు. న్యాయ సేవా సంస్థ కోర్టు దగ్గర రెగ్యులర్ గా అందుబాటులో ఉంటుందని, మన దగ్గర స్పెషల్ మీడియేషన్ సెంటర్, శిక్షణ పొందిన మీడియేటర్స్ కూడా ఉన్నారని, వారి సహకారంతో కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 వేల 500 సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసామని తెలిపారు. 62 మోటార్ వెహికల్ ప్రమాద కేసులలో రాజీ ద్వారా 2 కోట్ల 80 లక్షల పరిహారం ఇప్పించడం జరిగిందని అన్నారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు, భీమా కంపెనీలు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. న్యాయవాదులు వ్యవస్థలో ఒక భాగమని, వారి సహకారంతో కక్షిదారులకు మంచి తీర్పు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రజల హక్కులను కాపాడే పవిత్ర బాధ్యత న్యాయవాదులకు ఉంటుందని అన్నారు. న్యాయవాద సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అనవసరంగా ప్రైవేట్ సెటిల్మెంట్స్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వృద్ధ మహిళ గొర్ల రత్తమ్మ తరపున న్యాయవాది ఇమ్మడి లక్ష్మీనారాయణ కేసు దాఖలు చేయగా సత్వర పరిష్కారం చేసి హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు ద్వారా 11 లక్షల 50 వేల రూపాయలకు అవార్డ్ అందజేశారు. భవాని, వీరభద్రం భార్య భర్తల వివాదానికి సంబంధించిన కేసు రాజీ ద్వారా పరిష్కరించడం జరిగింది. అనంతరం పాత్రికేయులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కోర్టు పరిధి లోనే కాకుండా సత్తుపల్లి, మధిర కోర్టులలో కూడా జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ సూచనలు, సలహా మేరకు జాతీయ లోక్ అదాలత్ జరుపుకుంటున్నామని అన్నారు. సివిల్ కేసుల పరిష్కారానికి వీటిని వినియోగించుకోవచ్చని అన్నారు. మనకు సమయం ఆదా అవుతుందని అన్నారు. రాజీ చేసుకోవాల్సిన క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులకు కూడా సెటిల్ చేయడం జరుగుతుందని అన్నారు. లోక్ అదాలత్ వల్ల ప్రజలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని, వివాదాలు తగ్గిపోతాయని అన్నారు. ప్రశాంత వాతావరణం ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని, రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కర్రి ఉమాదేవి, దేవినేని రామప్రసాదరావు, వి. శీనయ్య, యం.అర్చన కుమారి, యం. కల్పన, టి.మురళి మోహన్, కే.వి. చంద్ర శేఖర్ రావు, కాసరగడ్డ దీప, బెక్కమ్ రజని, ఏపూరి బిందు ప్రియ, వి.మాధవి, బి. నాగ లక్ష్మి, బార్ అసోసియేషన్ గద్దల దిలిప్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులు బందారుపల్లి గంగాధర్, పి. సంధ్య రాణి, కొత్తపల్లి రామారావు, స్వర్ణ రాంబాబు, మందడపు శీనివాసరావు, న్యాయ శాఖ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# "నిఘా నేత్రాలు" నిద్రపోతున్నాయా..!?

మొదటి పేజీ తరువాయి

అలాంటి పనులను కొంతలో కొంత సులువు చేసేందుకు తోడ్పడేవే సీసీ కెమెరాలు. వీటి ఆధారంగా అనేక చిక్కుముడులు ఉన్న కేసులను సైతం పోలీసులు సునాయాసంగా చేదించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకునే విషయంలో, చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారి విషయంలో ఒక కంట కనిపెడుతున్న నిఘా నేత్రాలను జిల్లా పోలీసులు ఎందుకో తెలియదు కానీ అంత సీరియస్ గా తీసుకున్నట్లు లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) అసలు పని చేస్తున్నాయా...? లేదా...? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత జిల్లా కార్యాలయాలతో పాటు అప్పుడు ఉన్న పోలీసు ఉన్నతాధికారులు జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లతో పాటు సమస్యాత్మక ఏరియాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఒక నిర్ణయానికి వచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఆయా ప్రాంతాలలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల సమాచారం గురించి తెలుసుకోవచ్చనే తలంపుతో ఆ దిశగా అడుగులు పడ్డాయి. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు, అదేవిధంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, డిఎస్పీ కార్యాలయానికి అనుసంధానం చేస్తూ నిత్యం పర్యవేక్షణ చేసేవారు. ఈ సీసీ కెమెరాల వల్ల రాష్ డ్రైవింగ్ చేసేవాళ్ళు, అమ్మాయిలను ఏడిపించే ఆకతాయిలు, మహిళల గొలుసులను దొంగతనం చేసేవారు, ద్విచక్ర వాహనం తస్కరించేవారి వివరాలు ఇట్టే తెలిసిపోయేవి. అదేవిధంగా ట్రాఫిక్ కు ఇబ్బందులకు కలిగించినా, గుంపులు గుంపులుగా ఏర్పడి ఘర్షణలకు దిగినా క్షణాల్లో పోలీసులకు సమాచారం చేరుకునేది వెంటనే అక్కడికి చేరుకొని చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులను అదుపులోకి తీసుకునేవారు. గత అనేక సందర్భాలలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు విషయంలో జిల్లా పోలీసులు చొరవ తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సైతం పలుమార్లు సూచనలు చేస్తూ పోతున్నారు. అయితే ఆయన సూచనలు సైతం మాటలకే పరిమితం అవుతున్నాయి తప్ప కార్యరూపం దాల్చడం లేదు. సీసీ కెమెరాలు ఉన్నప్పుడు, వాటిని నిత్యం పోలీసులు పర్యవేక్షించడం వల్ల నేరాల తీవ్రత చాలా వరకు తగ్గిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అయ్యింది. ఇలాంటి తరుణంలో జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో సైతం సీసీ కెమెరాలు పనికి రాకుండా ఉండడంవల్ల మళ్లీ పాత రోజులు వచ్చాయా...? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో పాఠశాలలు, కళాశాలలు తిరిగి పునః ప్రారంభమయ్యాయి. విద్యార్థినీలు స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి తిరిగి తమ ఇళ్లలకు చేరుకునే సమయంలో కొత్తగూడెంలోని కొన్ని ప్రధాన సెంటర్లలో కొందరు ఆకతాయిలు మద్యం సేవించి వారితో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. అదేవిధంగా గొలుసు దొంగతనాలు, ఇళ్లల్లో చోరీలు జరిగినప్పుడు ఆయా ఇంటి యజమానులు, చుట్టుపక్కలలో వ్యాపార సముదాయాలలో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు మీదనే పోలీసులు ఆధారపడాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. వారం రోజుల క్రితం బర్లిఫిట్ ఏరియాలో తెల్లవారుజామున వాకిలి ఊడిచేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చిన ఒక వివాహిత మెడలోని గొలుసును గుర్తు తెలియని వ్యక్తి బలవంతంగా దొంగిలించుకుని పారిపోయాడు. రామ టాకీస్ ఏరియాలోని ప్రగతి మైదానం, రాజీవ్ పార్క్ పరిసర ప్రాంతాలలో కనీసం 20 సంవత్సరాలు నిండని ఆకతాయిలు రాత్రి 9 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట, రెండు గంటల వరకు తిరుగుతూ నానా యాగి చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిపై ఒక్కసారి నిఘా పెట్టి వారికి పోలీస్ కౌన్సిలింగ్ ఇస్తే తప్ప కొంతలో కొంతవరకు పరిస్థితులు మెరుగుపడతాయని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా కేంద్రంలో మరమ్మతుకు గురైన సీసీ కెమెరాలను సరి చేయడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో కూడా వాటిని ఏర్పాటు చేసే విషయంలో పోలీసులు ఇకనైనా ముందడుగు వేస్తారో...? లేదో...? వేచి చూడాల్సి ఉంది.

# విదేశీ ఉపకార వేతనాలను మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి

**మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా**



**కొత్తగూడెం ఆర్‌సి, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ వారు మైనార్టీ విద్యార్థుల కొరకు 2025 విద్యా సంవత్సరానికి గాను సీఎం ఓవర్ సీస్ పథకం ద్వారా అందిస్తున్న విదేశీ ఉపకార వేతనాలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ సింగపూర్, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా వంటి దేశాల్లో ఇంజనీరింగ్ లో పీజీ, పీహెచ్.డీ చేయుటకు 2 సంవత్సరాలకు గాను రూ 20 లక్షల ఉచిత ఉపకార వేతనంతో పాటు విమాన ప్రయాణ చార్జీల కోసం అదనంగా రూ 60 వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ ఉపకార వేతనం పొందుటకు గాను విద్యార్థి కుటుంబ సంవత్సర ఆదాయం రూ 5 లక్షల లోపు పొందినటువంటి ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు బీటెక్, ఎంటెక్ లలో 60 శాతం మార్కులు పొంది జీఆర్ఈ, జీఎంఏటీలలో తత్సమానమైన అర్హత పొందటం టోఫెల్, ఐఈఎల్ టీఎస్ స్కోర్ కార్డ్ కలిగి యూనివర్సిటీలలో జనవరి 1, 2025 నుండి 30 జూన్, 2025 లోపు అడ్మిషన్ పొందిన వారు తమ కాలేజీ అడ్మిషన్ లెటర్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ కాఫీ, నివాసధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాస్ పుస్తకం, బీటెక్ మార్కుల జాబితాతో డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. తెలంగాణ ఈ పాస్.సిజిజి.జిఓవి.ఇన్ అనే వెబ్ సైట్ లో ఈ జూన్ 30తేదీ వరకు ఆన్ లైన్ చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ చేసిన హార్డ్ కాపీలను సంబంధిత పత్రాలను జతచేసి నిర్ణిత గడువులోగా ఆయా జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు,జైన్, పార్సి, బౌద్ధ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు 8520860785 అనే నెంబర్ కు సంప్రదించాలని విజ్ఞప్తి చేసారు.

# కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్

**జిల్లా వ్యాప్తంగా 9 బెంచ్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**



**కొత్తగూడెం ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)–** క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్దమనసుతో క్షమించి రాజీమార్గంలో పయనించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ సూచించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడారు. కుటుంబ కలహాలను విడనాడి తమ కేసులను సామరస్యంగ రాజీమార్గం ద్వారా జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆధాతో పాటు ఇరువురు స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతారన్నారు. సమాజ సుఖశాంతులకు రాజీమార్గమే ఉత్తమమని, కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడడమే లోక్ అదాలత్ ధ్యేయమని స్పష్టం చేశారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇంట్లో భార్యాభర్తలు చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని కోర్టు మెట్ల వరకు రావద్దని తెలిపారు. కోర్టు కేసుల సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని అందుకు జాతీయలో లోక్ అదాలత్ మంచి వేదిక అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ తెలిపారు. కక్షిదారులకు మధ్యాహ్నం పులిహోర, మంచినీటి సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు న్యాయవాదులు పాల్గొన్నారు. మెంబర్లుగ ఎ. పార్వతి, పి. విటల్, జి. రామచంద్రారెడ్డి, ఎన్ ప్రతిభ, వై. యుగంధర్ నాయుడు వ్యవహరించారు.

# పదవి విరమణ పొందిన ఏఎస్ఐ శ్రీనివాస్

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన కాసరబాద శ్రీనివాస్ పోలీస్ శాఖలు ఇంటిలిజెన్సీ విభాగంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు. ఈ క్రమంలో మొండికుంట గ్రామంలో ఆయన నివాసంలో శ్రీనివాస్ దంపతులను మండల మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపకను అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు మండల అధ్యక్షుడు కమిటీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్నూరుకాపు కులానికే కాక సమాజంలో అన్ని వర్గాల ప్రజల మన్నలు పొందిన వ్యక్తి కసరబాధ శ్రీనివాస్ పోలీసుశాఖకు సుమారు మూడున్నర దశాబ్దాల పాటు ప్రజలకు అత్యంత దగ్గరగా ఉండి వారి సాధకబాధకాల్లో మమేకమై సేవలందించే అవకాశం పోలీసుశాఖలోనే అధికంగా ఉంటుందన్నారు. సుమారు మూడున్నర నుండీ నాలుగు దశాబ్దాలు సమాజం కోసం అహర్నిశలు కష్టించి పదవీ విరమణ పొందిన కాసరబాద శ్రీనివాస్ అభినందనీయులని మున్నూరు కాపు సంఘ కుటుంబ సభ్యులు ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపుసంఘ మండల గౌరవ అధ్యక్షుడు ఆసా శ్రీనివాసరావు,మండల ఉపాధ్యక్షులు కాసరబాద రాములు, తోట శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి ఊసా అనిల్, యువజన సంఘం మండల అధ్యక్షుడు పర్వత నరేష్, సంఘం నాయకులు సుంకరి సురేందర్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, మామిడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్వేషుడే కమ్యూనిస్టు...

**ఆలేటి కిరణ్ కుమార్**




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజాసమస్యలను అన్వేషస్తూ వాటిని పరిష్కరించువరకు నిత్యం పనిచేసేవాడే కమ్యూనిస్టు వాది అని సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ అన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు 15 వ వార్డ్ వాసి అమరజీవి రాంప్రసాద్ బయ్యా 10వ వర్ధంతి ని పూరస్కరించుకొని పార్టీ కార్యాలయంలో అయన చిత్రపటానికి సీఐటీయూ నాయకులు ఎండీ అబ్బాస్ పూలవేసి నివాళులు అర్పించిన అనంతరం అయన మాట్లాడుతూ తొలితరం నాయకులతో పార్టీ ఉద్యమం కోసం చివరి వరకు పోరాడిన మంచి కార్యకర్త రాంప్రసాద్ బయ్యా అని అలాంటి కార్యకర్త బావుతీకంగా లేనప్పటికి అయన పార్టీకి చేసిన సేవ మార్వాలేనిదని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాల్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కోడెం బోస్, వజ్జ సురేష్, రామ్ బరోస్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో శనివారం ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షం వల్ల రేకుల గండి గ్రామానికి చెందిన కుంజ జగన్ (40) పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. అతనికి భార్య నలుగురు సంతానం ఉన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో పలు గ్రామాలలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పర్యటించారు. దీనిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా 2024–25 సంవత్సరంలో సుమారు రూ 2.65 నిధులు మంజూరైయ్యాయి. దీనిలో భాగంగా సుమారు రూ 1కోటి నిధుల ద్వారా నిర్మించిన విలువైన సిసి రోడ్లను, పలు అభివృద్ధి పనులను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ మండలం లో అన్ని గ్రామాల్లో దశల వారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. రాష్ట్రం లో ఆర్థిక లోటు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ముత్యాల రావు, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ చారీ, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం ఖరీదు నిండు ప్రాణం...?

మొదటి పేజీ తరువాయి

అలాంటి వైద్యుల పై అవగాహనలేని సిబ్బంది, బాధ్యతారాహిత్యం కలిగిన సిబ్బంది చర్యల వలన వైద్యులకు సమాజంలో ఉన్న గౌరవాన్ని పూర్తిగా హరించే విధంగా చేస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నప్పటికీ కొత్తగూడెం జిజి హెచ్ ప్రధాన ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ విధులు నిర్వహించే ఎలక్ట్రిషన్ నిర్లక్ష్యం వలన అకారణంగా రోగులు మృత్యువాత పడుతున్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం గురువారం జరిగిన వృద్ధురాలి మరణం. వర్షాకాలం కారణంగా తరచూ విద్యుత్ సమస్యలను ఎదుర్కోకుండా ఉండేందుకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్లను ఏర్పాటు చేసి 24 గంటల కరెంటు సదుపాయాన్ని కల్పిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా ప్రభుత్వం ఎంతో వెచ్చించి మెరుగైన, ఆరోగ్యకర తెలంగాణను నిర్మించాలనుకుంటూ ఉన్నప్పటికీ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై వేటు వేయవలసిన సమయం ఆసన్నమైంది. కొత్తగూడెం జిజిహెచ్ లో లక్షల రూపాయలు వెచ్చించి గతంలో కరోనా వార్డుగా ఉన్న వార్డును ఐసీయూగా తీర్చిదిద్ది మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ఏర్పాటు చేసారు. అత్యవసర సమయాల్లో ఉపయోగ పడవలసిన ఐసియు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగడం సమయానికి రోస్టర్ ప్రకారం విధుల్లో లేకుండా రాత్రి వేళల్లో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి జనరేటర్ ఆపరేట్ చేయడం నేర్పించి విధులకు హాజరు కాని ఎలక్ట్రిషన్ పై తగు చర్యలు తీసుకోవాలంటూ ఆసుపత్రిని సందర్శిస్తున్న రోగులు డిమాండ్ చేస్తున్నారు. నైపుణ్యం లేక విధులు నిర్వహించడంలో అలసత్వం ప్రదర్శించి ఓ వృద్ధురాలి మరణంలో పరోక్ష పాత్రను పోషించి విధులకు హాజరు కాక తమ విధిని వేరే వారికి అప్పగించి బాధ్యతరాహిత్య చర్యకు పాల్పడిన జిజి హెచ్ ఎలక్ట్రిషన్స్ పై చర్యలు తీసుకోవాలంటూ వృద్ధురాలి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం, ఆరోగ్యం అందించి తెలంగాణ వైద్య సేవలను దేశంలో నెంబర్‌వన్‌గా నిలవాలని మహత్తర కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్న విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై అధికారులు దృష్టి పెట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటేనే తప్ప ప్రజలకు ప్రభుత్వంపై,ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలుగుతుందని మేధావి వర్గాలు సూచిస్తున్నాయి.

# పంచాయతీరాజ్ ఐటీడీఏ అధికారులతో సమీక్షా నిర్వహించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నియోజకవర్గంలో ఉన్న అయిదు మండలాల పంచాయతీరాజ్, ఐటిడిఏ అధికారులతో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధిపనులు ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంకా భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా అయిదు మండలాల్లోని ప్రధాన సమస్యలపై తక్షణ పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

## ఈనెల 18న స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

### 4వ తరగతి ప్రవేశానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి : ఎంఈఓ జుంకీలాల్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు 2025,26 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపికను మండల కేంద్రంలోని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18న నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి బానోత్ జుంకీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులు క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులను గుర్తించి ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని ఎంఈఓ తెలిపారు. 4వ తరగతి చదువుతున్న బాల బాలికలకు మాత్రమే ఈ ఎంపిక నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, క్రీడాకారుల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లొ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్స్ లొ వివిధ క్రీడలపై విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడల ద్వారా మంచి గుర్తింపు లభించడమే కాకుండా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ శాఖలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్లైన్ లొ తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)**– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ధూప దీప నైవేద్య పథకం కింద ఆలయ అర్చకుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసిన సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తున్న పలు దేవాలయాల అర్చకులు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అర్చకులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయ శాఖలో జరుగుతున్న సానుకూల మార్పులు అర్చకుల జీవితాల్లో వెలుగుని నింపుతున్నాయని పేర్కొన్నారు. అర్చకుల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ లకు ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ అర్చకస్వాముల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ ఒగ్గు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు లక్ష్మీనారాయణ, చల్లగళ్ల నరసింహారావు, కందిమళ్ళ వాసు,పొన్నగంటి వెంకయ్య, పిచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్‌గా జోషి కుమార్ నియామకం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్‌గా జగన్నాథపురం గ్రామస్తుడైన బాదర్ల జోషి కుమార్ నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా రవాణా అథారిటీ సభ్యులు బాదర్ల జోషి కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ప్రభుత్వం నుండి వచ్చిన జీవో కాపీని అందజేసి ప్రోటోకాల్ పాటించాల్సిందిగా కోరారు.

## రక్త దానం, అవయవ దానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత : డాక్టర్ నాగరాజు






**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**– ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా సింగరేణి గర్ల్స్ హై స్కూల్లో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రక్త దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ యువత రక్త దానం చేయడానికి ముందుకు రావాలని, ప్రతి ఒక్కరు అవయవ దానం చేయుటకు ఓ బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతను ప్రోత్సహిస్తు, మార్గదర్శకంగా ఉన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జరప్ల బాలు ను అభినందించారు. అనంతరం ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలని,దీనిని ఓ ఫ్యాషన్ గా తీసుకోవాలని, తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జె. బాలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు లగడపాటి రమేష్ చంద్, యోగ గురువు గుములాపురం సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూల్ సింగ్, ముజాహిదీన్, రాజేష్, జబ్బు, సరిత, మునీలా, నిరంజన్, అజీమ్ ఖాన్, హైమద్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఒలంపిక్ డే విజయవంతంగా చేయండి

### డాక్టర్ యుగంధర్ రెడ్డి




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం ఈనెల 23 న జరగనున్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 18 నుండి 23 వరకు ఒలంపిక్ దినోత్సవా రన్ అశ్వరావుపేట నియోజకవర్గం నుండి మొదలుకొని కొత్తగూడెం నియోజకవర్గంలో ముగియనుందన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఒలంపిక్ దినోత్సవ రన్ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగ కోరారు. ప్రతి నియోజకవర్గంలో ఒలంపిక్ డే రన్ విజయవంతం చేయడం కోసం క్రీడాకారులు, క్రీడాభిమానులు, వివిధ క్రీడా సంఘ నాయకులు, కోచ్ లు, పురప్రముఖులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఒలంపిక్ చీఫ్ ప్రమోటర్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సూచన మేరకు తెలంగాణ రాష్ట్రం నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నాగ సీతారాములును సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిధర్, వైస్ ప్రెసిడెంట్లు వై వెంకటేశ్వర్లు, మొగిలి జాయింట్ సెక్రటరీలు ఆదినారాయణ , శ్రీధర్ ట్రెజరర్ కాశి హుస్సేన్ లో పాల్గొన్నారు.

## టియుసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### కేజీబీవీ వర్కర్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది

### ఏదులాపురం గోపాలరావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయయాలని భద్రాద్రి జిల్లా టియుసిఐ ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ వర్కర్స్ తో కలిసి వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జూన్ 21,22 తేదీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని తెలిపారు. జూన్ 21న కార్మిక భారీ ప్రదర్శన,బహిరంగ సభ జరుగుతున్నదని, బహిరంగ సభలో టియుసిఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అభ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. 22న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని,ప్రతినిధుల మహాసభను ఉన్నత విద్య మండలి మాజీచైర్మన్ ఆహ్వానసంగం అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రారంభిస్తారని తెలిపారు. కేజీబీవీ విద్యాలయాల్లో పనిచేస్తున్న వర్కర్స్ పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. వారికి నెల వేతనం రూ 9700 లు ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడిచే పరిస్థితులు లేవన్నారు. కేజీబీవీ వర్కర్స్‌కు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని గోపాలరావు డిమాండ్ చేసారు. మహాసభల్లో దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. మహాసభ లకు తెలంగాణలో కెజిబివి, సింగరేణి ,బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ,మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ, ఆశ,అంగన్వాడి ఇతర రంగాల కార్మికులు పాల్గొని టియుసిఐ మొదటి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ, రమాదేవి, స్వరూప, నిర్మల, సునీత, కళ్యాణి, శిరీష, రజిత, స్రవంతి, రాధ పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూనంనేని జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కొత్తగూడెం కార్పొరేట్ లోని ప్రాజెక్టు ప్లానింగ్ కార్యాలయం వద్ద సింగరేణి సివిల్ విభాగం, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ప్రైవేటు డ్రైవర్స్,ప్రాజెక్టు ప్లానింగ్ కాంట్రాక్ట్ కార్మికులు కేకును కట్ చేసి చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కృష్ణ ఫర్ నాయకులు ఎం చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, కే నరసింహ, వినోద, అనసూర్య, లక్ష్మి, ప్రవీణ్ మధు, లక్ష్మీనారాయణ, వంశీ, జగన్, సందీప్ కుమార్, సరిత, శేఖర్ రామారావు, సూపర్వైజర్స్ యూనియన్ తరపున కె.విజయ్ కృష్ణ,బి మల్సూర్, రాము, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించిన అన్నం శ్రీనివాసరావు

## మతిస్థిమితం లేని వారిని అన్నం ఫౌండేషన్‌కి తరలింపు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** మతి స్థిమితం లేకుండా పల్లి మండలం విఎం బంజర్ గ్రామ సెంటర్లో వీధుల్లో తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను శనివారం అన్నం ఫౌండేషన్ కి తరలించారు. గత కొంతకాలంగా విఎం బంజర్ రోడ్లపై తిరుగుతున్న 23, 35 సంవత్సరాల ఇద్దరు యువకులను శ్రీ రాజ సాయి మందిరం కమిటీ సభ్యులు రిటైర్డ్ సీఐ జన్నారెడ్డి నరసింహారెడ్డి ఖమ్మంలోని అన్నం పౌండేషన్ వారికి సమాచారం అందించారు. శనివారం అన్నం శ్రీనివాసరావు తన బృందంతో వచ్చి మతిస్థిమితం లేని ఇరువురి యువకులను అంబులెన్స్ లో ఖమ్మం తరలించారు. అక్కడ వారి ఇరువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఆరోగ్యం పరిస్థితులు మెరుగైన అనంతరం వారి సంబంధికులకు అప్పగించడం జరుగుతుందని అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన్నారెడ్డి నరసింహారెడ్డి, శ్రీను, మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారు.


# నేడు పాలేరు నియోజకవర్గ ముఖ్యనాయకులతో మంత్రి పొంగులేటి సమావేశం



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 15న ఆదివారం న పాలేరు నియోజక వర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.30గంటల నుంచి మధ్యాహ్నం 02.00గంటల వరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో వేరువేరుగా సమావేశమ వుతారని తెలిపారు. కావున ఆయా మండలాలకు చెందిన ముఖ్యులంతా సకాలంలో హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశం అనంతరం సాయంత్రం 04.30గంటల నుంచి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారం, సోలిపురం, కాకరవాయి గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయాలన్నారు.

# 48వ డివిజన్ మున్నూరు కాపు నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపిక





ఖమ్మం సారథినగర్ పరిధిలోని మున్నూరు కాపు సభ్యులను మాజీ కార్పొరేటర్ శ్రీ తోట రామరావు నివాసంలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాదక్షులు ఆకుల గాంధీ సమక్షంలో 48వ డివిజన్ మున్నూరు కాపు అధ్యక్షులుగా శాభాసు వెంకట రమణ , కార్యదర్శి గా ఆకుల సత్యనారాయణ ( సత్యం) లను ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా అధ్యక్ష , కార్యదర్శి లను రాకం శ్యామ్ బాబు , విప్ప వేణు , వెంకట నరసయ్య , ప్రభాకర్ , రాధాకృష్ణ , రవికిషోర్ , వెంకటప్పయ్య , వీరాస్వామి , నర్సింహరావు , నాంచారయ్య లు అభినందనలు తెలియజేశారు .

# మతోన్మాదం వల్ల ప్రాథమిక హక్కులకు రక్షణ కరువు

## రమేష్ పట్నాయక్ విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ రమేష్ పట్నాయక్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** మను ధర్మాన్ని రక్షించేందుకే బీజేపీ పాలనలో కాషాయ సంఘ పరివారం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తోందని విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ రమేష్ పట్నాయక్ అన్నారు. శనివారం సత్తుపల్లి కళాభారతిలో బత్తుల వెంకటేశ్వరరావు జీవన రేఖలు పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు కొండపల్లి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో మతోన్మాదం – మను ధర్మం అంశం పై రమేష్ పట్నాయక్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ వర్ణ ధర్మం వలన భారతదేశంలో నిచ్చెనమెట్ల సమాజం ఆర్భవించిందన్నారు. మనుధర్మం- మతోన్మాదం జోడెట్ల లాంటివని,వీటి వల్ల మత,కుల,భాషా, ప్రాంతీయ,లింగ ఆధిపత్యాలు పెరుగుతాయన్నారు. ఇవన్నీ విడదీయలేని ఒకే చెట్టు కొమ్మలాంటివన్నారు.మతోన్మాదం వల్ల స్వాతంత్రోద్యమ పోరాట ఫలితంగా రాజ్యాంగంలో సాధించుకున్న ప్రాథమిక హక్కులపై దాడి జరుగుతుందన్నారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు,ఇతర అన్ని వర్గాల ప్రజలు తమ హక్కులను కోల్పోతారని పేర్కొన్నారు.మధ్యయుగాల్లో కూడా అన్ని మతాల ప్రజలు సామరస్యంగా కలిసిమెలిసి జీవించారని గుర్తు చేశారు.ఆనాడు మత ఘర్షణలు జరగలేదన్నారు. రాజ్య విస్తరణ కోసమే ఆనాడు యుద్ధాలు జరిగాయి తప్ప మతవ్యాప్తి కోసం జరగలేదన్నారు. భక్తి ఉద్యమం కూడా వ్యాప్తి చెందిందన్నారు.



### బత్తుల స్ఫూర్తితో ఉద్యమించాలి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమ పోరాట స్ఫూర్తితో దోపిడీ పీడనలేని సమాజం కోసం బత్తుల వెంకటేశ్వరరావు తమ జీవితాన్ని త్యాగం చేశారని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి నరసయ్య, ( సీపీఐ ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. 1969 లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో బత్తుల వెంకటేశ్వరరావును ఆనాటి పాలకులు పొట్టన పెట్టుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేడు యువత పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత శివలింగం, బత్తుల వెంకటేశ్వరరావు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు కూకలకుంట రవి, రారా కృష్ణారావు, వరదాచారి, ఎ.లింగారావు, బురహాన్, చిట్టి సత్యనారాయణ, కొత్తా శ్రీను,పిల్లి మల్లికార్జున్ , కాటినేని శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎ. వెంకటరెడ్డి, అమర్లపూడి శరత్ , మాస్ లైన్ నాయకులు గంటా శ్రీనివాసరావు, గోకినేపల్లి లలిత, బీరెల్లి లాజర్,తాటి రాజు ,బత్తుల వెంకటేశ్వరరావు, ట్రస్ట్ లైబ్రేరియన్ యనమాల కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమే : సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు










**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** కష్టాల నుంచి విముక్తి కలిగించేది మార్క్సిజం మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.శనివారం మండల పరిధిలోని కుర్నవల్లి లోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ శిక్షణా తరగతులకు ముఖ్య ఉపదేశకులుగా హాజరైన నున్నా నాగేశ్వరావు ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మిక వర్గ దృక్పథంతో సిపిఎం పనిచేస్తుందన్నారు. మార్క్సిజం నమ్మకమైన సిద్ధాంతాలతో సిపిఎం పనిచేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా చైనా సోషలిస్ట్ వ్యవస్థ బలమైన ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందిందన్నారు.సిపిఎం శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు .కమ్యూనిస్టు కార్యకర్తలు నీళ్లల్లో చేపల్లా ప్రజలతో నిత్యం కలిసి ఉండాలన్నారు.జనతా, ప్రజాస్వామ్యక విప్లవం సాధించడానికి సిపిఎం శ్రేణులు పనిచేయాలన్నారు .క్షేత్రస్థాయిలో శాఖ పార్టీకి గుండెకాయ లాంటిది అన్నారు.పోరాటాలు చేయకుండా ఏమి సాధించలేం అన్నారు.వర్గ పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని తెలిపారు.బిజెపి మతతత్వ విధానాలను ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలన్నారు.శాఖ అనేది ప్రాథమిక పాఠశాల లాంటిది అన్నారు.అది బలంగా ఉంటేనే పార్టీ బలంగా తయారవుతుంది అన్నారు.ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా పునాధిని పెంచుకోవా లన్నారు. కేంద్ర ప్రభుత్వం మతతత్వ పోకడలతో అబ్బం గడుపుకోవాలని చూస్తుందని, దానిని నిలువరించాల్సిన అవసరం ఉందన్నారు.హామీలతో పాలకులు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిన పాలకుల మెడలు వచ్చేందుకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు ఆందోళన లకుసిద్ధం కావాలన్నారు.పార్టీ కార్యకర్తలు ఒక మిలటెంట్ కార్యకర్తగా పనిచేయాలన్నారు.ప్రిన్సిపాల్ గా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి వ్యవహరించారు.రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు చలమాల విఠల్, మారంపూడి పాండురంగారావు, అయినాల రామలింగేశ్వరరావు, తన్నీరు కృష్ణఅర్జునరావు, కోల్కపోవు సర్వేశ్వరరావు పాల్గొన్నారు. సాయంత్రం రాజకీయాలు వాటి ఆవశ్యకతపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు మల్లెంపాటి వీరభద్రరావు క్లాస్ తీసుకున్నారు,

# కాంగ్రెస్ హయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ హయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ అన్నారు.మండలం లోని గువ్వలగూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. లబ్ధిదారులను కలిసి పనులు గురించి ఆరా తీశారు.ఇసుక కోరత ఇతరత్రా సమస్యలను లబ్ధిదారులు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం మాయమాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో క్లీన్ సీప్ చేసేందుకు ప్రతీ కార్యకర్త కృపి చేయాలని పిలుపనిచ్చారు.ఆదివారం కూసుమంచి త్యాగం కార్యాలయంలో జరిగే సమావేశంలో విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంగూరు వెంకటేశ్వర్లు, లిక్కి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 15, జూన్, 2025

# గత కొద్ది నెలలుగా వివాద స్థల ఘటనపై ఎస్సై విచారణ...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్14) కథ కొద్ది నెలలుగా కారేపల్లి క్రాస్ రోడ్ లోనే వివాదాస్పదంగా ఉన్న ఇరు వర్గాలకు సంబంధించిన ఇంటి స్థలాన్ని శనివారం కారేపల్లి ఎస్సై రైలు గోపి విచారణ చేపట్టారు.గత కొంతకాలంగా ఇంటి స్థలం వివాదం కొనసాగుతుంది.ఇరు వర్గాలకు చెందిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో,వారి ఫిర్యాదు మేరకు ఎస్సై బైరు గోపి ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేశారు.ఇది వర్గాలకు సంబంధించిన వారు ఇచ్చిన సమాచారాన్ని నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తానని ఆయన సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ వివాద స్థలంలో ఎవరు కూడా ఎ లాంటి కట్టడాలను చేపట్టకూడదని ఆయన సూచించారు.

# నేడు బోనకల్‌లో రక్తదాన శిబిరం



## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** నేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ, మండల కాంగ్రెస్ పార్టీ సహకారంతో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం తలసేమియా బాధిత చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ముందుగా మండల కాంగ్రెస్ కమిటీ తరపున ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి రక్తదాన శిబిర పోస్టర్లను ఆవిష్కరించారు. తల సేమియా బాధితుల చిన్నారుల కొరకు ఏర్పాటు చేసే రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదానం చేసి ఆ బాధిత చిన్నారులకు 15 రోజుల జీవితాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూక్య భద్రు నాయక్, మరీదు శ్రీను, నిమ్మ తోట జనప్రియ కుమార్, ఇరుగు నవీన్, జెట్టెం పుల్లయ్య, రమేష్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




# కార్తీక పుణ్య స్థానాలకు మెట్లు ఏర్పాటు చేయండి



**వైరా టౌన్(సూర్య న్యూస్) :** మండల పరిధిలోని తాటిపూడి గ్రామంలో కాలువ వద్ద కార్తీకమాసం సమయంలో భక్తులు స్నానాలు ఆచరించడానికి ఇబ్బందికరంగా ఉందని అందుకోసం మెట్లు ఏర్పాటు చేయాలని స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు నీటిపారుదల శాఖ ఏఈ వెంకటకృష్ణకు వినతిపత్రం అందించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో గ్రామంలో పూజలు చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు స్పందించిన అధికారులు మెట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జావ్వాజి నాగరాజు మంచాల జయరాజు,తాతా నిర్మల, దుగ్గిరాల శీను, జవ్వాజి వెంకటేశ్వర్లు, కాట్రాల నరసింహారావు, జవ్వాజి ఆంజనేయులు, జవ్వాజి పుల్లయ్య, నారపోగు సైదులు, నారపోగుచంద్రయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన : బాణోత్ మంజుల మదన్ లాల్



**వైరా టౌన్(సూర్య న్యూస్):-జూన్ 14 :** ఇటీవల వైరా శాంతినగర్ కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎక్కిరాల వెంకటేశ్వర్లు ప్రమాదవశాత్తు మృతి చెందారు. వెంకటేశ్వర్లుకు బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ 2 లక్షలు ఇన్సూరెన్స్ చెక్కును మంజూరు చేసింది. శనివారం ఆ చెక్కును ఖమ్మం లో స్వర్గీయ వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ నివాసం నందు బాణోత్ మదన్ లాల్ సతీమణి బాణోత్ మంజుల మదన్ లాల్ బాధిత కుటుంబ సభ్యులకు 2 లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి, కొత్తా వెంకటేశ్వరావు,కిలరి కిరణ్,అప్పం సురేష్,మేదరమేట్ల రాము,తన్నీరు కిషోర్, అదూరీ ప్రేమ్ కూమర్,నల్లబోలు వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.

# విశ్వనాథపల్లి గ్రామంలో హెచ్ఐవి అవగాహన సదస్సు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్ 14) మండలంలోని విశ్వనాథపల్లి వైఆర్జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ఐవి పై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి వైద్యాధికారి సురేష్ వైఆర్జీ కేర్ లింక్ వర్కర్ స్కీం డీఆర్పీ శివయ్య,ఆదెర్ల శంకర్ లు మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా వస్తుందని,దానిని నివారించే విధివిధానాలు వివరించారు. హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్ఐవి వచ్చిన భయపడాల్సిన అవసరం లేదని మనోధైర్యంతో ఉండి ప్రభుత్వం అందించే ఏఆర్టి మందులు క్రమం తప్పక వాడాలని, అవి మనిషిలో ఉన్న రోగ నిరోధక శక్తిని పెంచి జీవితాన్ని పెంపొందిస్తుందన్నారు. టీబీ,సుఖ వ్యాధులు వ్యాప్తి,వాటి నివారణ పద్ధతులు తెలిపారు. అనంతరం హెచ్ఐవి,టీబీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్యం, విజయకుమారి, సరస్వతి, ఎల్ టి రామకృష్ణ, హెచ్ పి మహేశ్వరి, కళ్యాణి, ఏఎన్ఎం అంజలి,కృష్ణవేణి, ఆశాలు పద్మ,సంధ్య,నాగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరంశెట్టి పెళ్లిరోజు వేడుకలు



**వైరా టౌన్(సూర్య న్యూస్) :** మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వీరంశెట్టి సీతారాములు దుర్గ భవాని దంపతులపెళ్లి రోజు రేచర్ల బజార్ నందు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వీరంశెట్టి సీతారాములకు పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి, రేచర్ల నాగేశ్వరావు, రేచర్ల సత్యంతో పాటు పలువురు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..టీ ఝాన్సీ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూన్ 14)తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ.ఝాన్సీ డిమాండ్ చేశారు.శనివారం సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ..పథకాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని వాయిదాల మీద వాయిదాలు వేస్తుందని విమర్శించారు.గత ప్రభుత్వం అవలంబించిన విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమం పథకాలు అందడం లేదని,పథకాలన్నీ కాంగ్రెస్ కార్యకర్తలకి అప్పజెప్పున్నారని ఆరోపించారు.రైతు భరోసా,రైతు రుణమాఫీ ఆగిపోయాయని పెట్టుబడులకు అప్పు దొరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆగిన రైతు భరోసా రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ఆగిన రైతు భరోసా రుణమాఫీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీల అమలు చేయాలని, లేని యెడల పోరాటాలతో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్,నాయకులు గుగులోతు తేజ బిక్కసాని భాస్కర్, ధరావత్ సక్రు,పులకాని సత్తిరెడ్డి, గుమ్మడి సరోజిని, అనసూర్య, లఘుపతి, తేజావత్ రంగ్యా, వెంకటేశ్వర్లు, శ్రీను పాల్గొన్నారు.

# టియుసిఐ మహాసభలను జయప్రదం చేయండి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** నిజామాబాదు లో ఈ నెల 21,22 న జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్ పిలుపు నిచ్చింది. యూనియన్ ఆధ్వర్యంలో పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్స్ లో పోస్టర్ల ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ దేశంలో సంఘటిత సంఘటిత రంగాలలో సుమన్ 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని ఇందులో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతరత్రచట్టాల అమలవుతున్నాయని మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెల్లదీస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన ఐదు జీఓ లను కూడా నేటికీ ముద్రించలేదని అన్నారు. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న శ్రామిక వర్గానికి తక్షణమే సరిపడే వేతనాలు పెంచాలని, వృద్ధాప్యంలో తగిన సామాజిక భద్రత కల్పించి కనీసం పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు నిర్ణయించాలని కోరారు. కార్మిక వర్గం ఐక్యంగా భవిష్యత్ కార్యాచరణకు మహాసభలు విజయవంతానికి కార్మిక వర్గం కృషి చేయాలని వారి కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో పాపారావు, బి సరోజినీ, టి రామ్ లీ, ఏవి రమణ, టీ నాగమ్మ, ఈ శిరీష, ఎస్.కె బిబి , ఎస్కే కైరున్, తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో నాలా పూడిక కార్యక్రమం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం ఏదులపురం మున్సిపాలిటీలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన అకస్మిక వరదల కారణంగా ఏదులాపురం చెరువు అలుగు ద్వారా నాలా నిండి అయోధ్య నగర్, శ్రీరాం నగర్, చైతన్య నగర్, సాయిప్రభాత్ నగర్, పెద్దతండ, పరిసర ప్రాంతాలు ముంపు కి గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పై ఇబ్బందుల దృష్యా ప్రభుత్వం చేపట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏదులాపురం నాలా పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ పనులు ఏదులాపురం మున్సిపాలిటీ ఆద్వర్యంలో పనులు వేగవంతం గా జరుగుతున్నాయి. కొంతమంది జనాలు ఎలాంటి ఇబ్బందులు పెట్టినా ఉపేక్షించేది లేదని చెప్పిన కమీషనర్.





## నూతన వధూవరులకు సయ్యద్ సాదిక్ అలి శుభాకాంక్షలు..

### నేలకొండపల్లి ఆర్ పి వి ఈసి సభ్యులు ఇస్మాయిల్ తనయుడు ఇమ్రాన్ వలిమా రిసెప్షన్ వేడుక సయ్యద్ సాదిక్ అలి హాజరు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్** :నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి.) సంస్థ ఈసి సభ్యులు ఇస్మాయిల్ తనయుడు ఇమ్రాన్ వలిమా రిసెప్షన్ వేడుక శుక్రవారం రాత్రి నేలకొండపల్లి మండల కేంద్రంలో అట్టహాసంగా జరిగింది.. ఈ వలీమా రిసెప్షన్ వేడుకకు ఆర్ పి వి సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు..శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆర్ పి వి సంస్థ నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్,జర్నలిస్ట్ జానిపాషా, నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు సత్తార్, ఈసీ సభ్యులు ఖాదర్ బాబా, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, నేలకొండపల్లి మండల నాయకులు మామిడి వెంకన్న తదితరులున్నారు..

## లోక్ అదాలత్‌లో 6000కు పైగా కేసుల పరిష్కారం

**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఖమ్మం జిల్లా కోర్టు సముదాయల్లో నిర్వహించిన మెగా జాతీయ లోక్ అదాలత్ లో 6220 కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం అయ్యాయి. ఇందులో 2251 క్రిమినల్ కేసులు, భూతగాదా సివిల్ కేసులు 81 చెక్కు బౌన్స్ 168 మోటారు ప్రమాదాలు 48 ట్రాఫిక్ కేసులు 3,589 సైబర్ క్రైమ్ 67 తదితర కేసులు పరిష్కారమైన వాటిలో ఉన్నాయి.

## ఆర్టీసీ బస్సు ట్యాంకర్ ఢీ

### పలువురికి గాయాలు ..తప్పిన పెను ప్రమాదం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారి మర్రిగూడెం శివారు మూలమలుపు వద్ద ఝా04 ఖణ8333 =ఙజ% ప్రయివేట్ బస్సు డ్రైవర్ అయిన తోట పృథ్వి %బా/శీ% రమేష్ ఖమ్మం -నుండి ప్రయాణికులతో ఇల్లెందు వెళ్తుండగా సుమారు సమయం 11 : 20 ని|| లకు మర్రిగూడెం గ్రామ దగ్గరలో టర్నింగ్ పాయింట్ వద్ద అతివేగముగా. అజాగ్రత్తగా నిర్లష్టంగా బవర్కి చేస్తూ వస్తున్న సిమెంట్ %డ% యాష్ లారి' ట్యాంకర్ నెం %ఝా 29 ఎదీ% 8889 ఇల్లెందు నుండి ఖమ్మం వైపు వెల్తున్న లారి ట్యాంకర్ ఢీ కొట్టడంతో లారీ డ్రైవర్కు మరియు బస్సు డ్రైవర్ తో పాటు కండక్టర్ 17 మంది ప్రయాణికులలో 11 మంది ప్రయాణము -లకు గాయాలు అయినవి. వారిని వెంటనే 108 అంబులెన్సు ద్వారాఖమ్మం గవర్నమెంట్ హెూప్పిటలోకి తరలించి చికిత్స వరకుపంప నైవది.ఆర్ టీసీ ప్రయివేట్ బస్సు డ్రైవర్ తోట పృథ్వి ఫిర్యాదు చేయగా కామేపల్లి ఎస్ ఐ బి సాయికుమార్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఎదులాపురం మున్సిపాలిటీ ముఖ్యనాయకుల సమావేశం





ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ. దుర్గా ప్రసాద్

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:** శనివారం ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డ సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి,నియోజక ఇంచార్జి శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా ఎలా ముందుకు వెళ్ళాలి అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలి అని వారు ముఖ్య నాయకులకు సలహాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, రషీద్, తమ్మినేని. నవీన్, గోనె భుజంగ రెడ్డి, బానోత్ కిషోర్ ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## వైరా ఎస్సైని కలిసిన హ్యూమన్ రైట్స్ సొసైటీ బృందం



**వైరాటౌన్(సూర్య న్యూస్) : జూన్ 14 :** వైరా ఎస్ ఐ. రామారావును హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు, అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఎస్. ఐ. రామారావుకి వివరించారు.సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఆల్బమ్ ను ఎస్ ఐ చూసి సభ్యులను అభినందించారు.నాకు కూడా సామాజిక కార్యక్రమాలంటే ఇష్టమని, మీరు చేసే కార్యక్రమాలలో అవకాశం చూసుకొని తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన అన్నారు. సమాజంలో ఎక్కువగా సీనియర్ సిటిజెన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని వారు సూచించారు. అనంతరం ఎస్ ఐ రామారావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,సహ వ్యవస్థాపకులు ఆదూరి మణి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత పాల్గొన్నారు.

## మున్నూరుకాపుకులకార్పోరేషన్ కోసంకృషి చేస్తా





టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు

**వైరాసూర్యమేజర్ న్యూస్ :** మున్నూరు కాపు కుల కార్పొరేషన్ కోసం కృషి చేస్తా. రేణుక చౌదరికి రుణపడి ఉంటా మున్నూరు కాపుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం సభలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు... వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నందు రేచర్ల బజార్ వద్ద ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కుల సన్మాన కార్యక్రమం ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు కి ఘనంగా నిర్వహించడం జరిగింది. పిసిసి ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలో కాపు కులస్తులకు ఒకే ఒక్క పదవి లభించిందని అదృష్టం నాకు దొక్కటం కోసం ప్రయత్నం చేసిన కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుక చౌదరి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు కట్లరంగారావు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి కూడా తనకు ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ, ప్రభుత్వ పెద్దలు మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుక చౌదరి, సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని కట్ల రంగారావు, సన్మాన కార్యక్రమం సభలో పేర్కొన్నారు. తన రాజకీయ జీవితం 35 సంవత్సరములో నేను ఏ హెూదాలో పనిచేసిన మున్నూరు కాపులు నా రాజకీయ జీవిత ఎదుగుదల్లో ఎంతో కృషి చేశారని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్నూరు కాపులకు కూడా టికెట్లు దక్కే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి మాటిచ్చారు. సన్మాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళ సోదరీ సోదరీమణులు పాల్గొన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. ముల్లపాటి సీతారాములు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, కట్ల నాగరాజు, కామిశెట్టి రవికుమార్, కట్ల సంతోష్, దాసరాజు కుటుంబరావు, య న్నం.నాగేంద్రరావు, రేచర్ల పుల్లయ్య,వీరంశెట్టి సీతారాములు, మూల దుర్గాప్రసాద్, ముదిగొండ మహేష్, ఆది శ్రీకాంత్, అక్కిశెట్టి రవితేజ, మట్టపల్లి సైదులు, దండ్యాల నరసింహారావు, రేచర్ల అసత్యం, రేచర్ల వెంకటేష్, పుప్పాల.అనంతరామయ్య, పుప్పాల సైదులు, పాలెపు సైదులు, రేచర్ల ప్రభాకర్, రేచర్ల రాము, శీలం ప్రభాకర్, కంభం పాటి. సత్యనారాయణ, రేచర్ల కారు విశ్వనాథం, రేచర్ల సైదులు, రేచర్ల చిన్న విశ్వనాథం, ఆర్ వి, రేచర్ల జనార్ధన్, నవీన్, రేచర్ల వెంకటేశ్వర్లు, కరెంటు రామారావు, పెద్ద ఎత్తున మున్నూరు కాపు మహిళలు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండాలు మాత్రమే



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి గ్రామంలో మంచి కార్యకర్తలు ఉన్నారని ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పేద ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసేది కేవలం ఎర్రజెండాలు మాత్రమే అని వారు అన్నారు మరికొద్ది రోజుల్లో జరిగిన మండల మహాసభను జయప్రదం చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ యొక్క సత్తా చాటాలని కార్యకర్తలకు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిళ్లపల్లి యేసు సీపీఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు మండే కృష్ణయ్య మండే చంద్రయ్య మండే హనుమంతరావు మండే చిన్న ఎసునాగయ్య మండే ప్రభాకర్ మండే రవికుమార్ బాల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు. నూతన గ్రామ శాఖ కార్యదర్శి మండె రామలింగయ్య సహాయ కార్యదర్శి మండె వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)**– ఈ నెల 16న జరుగు రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని, ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆడియో, వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలను పలకాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అవుతున్నదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతు వేదికలకు పెద్ద ఎత్తున రైతులు హాజరవుతారు కాబట్టి, రైతు వేదికల వెలుపల ఏటిసిడి డ్రైవ్ పై అవగాహన కల్పించే విధంగా స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదిక పరిధిలో మునగ సాగు చేపట్టి లబ్ది చేకూరిన రైతులను ఆహ్వానించి వారి ద్వారా ఇతర రైతులకు మునగ సాగు ద్వారా వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎంలు హాజరు కావాలని, దాని ద్వారా వారు మహిళా సమైక్య సభ్యులకు అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ, చేపల పెంపకం తదితర వాటిపై సభ్యులకు అవగాహన కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో దేశం మొత్తం జిల్లా వైపు చూస్తుందని దీనికి సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగస్తులను కలెక్టర్ అభినందించారు. రానున్న వర్షాకాలంలో ఎక్కడైతే వర్షం నీరు నిలుస్తుందో అక్కడ వెంటనే ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

# ముగ్గురు మినిస్టర్లను మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కలెక్టర్





**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్గా నియమితులైన దురిశెట్టి అనుదీప్ శనివారం హైదరాబాదులో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయం చేనేత జౌలి,మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా వేరువేరుగా కలిశారు. ప్రగతి భవన్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని హైదరాబాద్, బంజారాహిల్స్, మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశాన్ని 4వ స్థానానికి తీసుకువచ్చిన మోడీ




**రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే బీజేపీ నేతలు**

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్)** – భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కాలం 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సాధించిన విజయాలను కార్యకర్తలకు శక్తి కేంద్ర ఇన్చార్జిలకు ముఖ్య నాయకులకు వివరిస్తూ మండలాధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్రీనగర్ గ్రామపంచాయతీలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పైడిపాటి రవీందర్, మండల ఇంచార్జ్ కొడుకు శ్రీధర్ యాదవ్, సీనియర్ నాయకులు చారి హాజరయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ భారతదేశం గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ 50 సంవత్సరాలు పరిపాలించిన సాధించలేని అభివృద్ధిని 11 సంవత్సరాలలో నరేంద్ర మోడీ సాధించారని తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోనే దేశాన్ని నాలుగవ స్థానానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కె దక్కిందన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టాండప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, బేటి పడావో బేటి బచావో, రైల్వేలను సమృద్ధిగా అభివృద్ధి చేస్తూ భారతదేశంలో ప్రపంచ చిత్రపటంలో అగ్రగామిగా నిలిపే ప్రయత్నంలో భాగంగా దేశ ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పైడిపాటి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే అని అన్నారు. మండల ఇన్చార్జి గౌడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ మాలోత్ గాంధీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలంలో పార్టీ చాలా బాగా ముందుకు వెళుతుందని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రెడ్డెం నవీన్, వెంకన్న, ధనలక్ష్మి, కవిత, అరుణ, సంపత్ కుమార్, మహిళా కార్యకర్తలు, నాయకులు, తదితులు పాల్గొన్నారు.


# నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని పర్యటన



**కొత్తగూడెం అర్బన్ , సూర్య (మేజర్ న్యూస్ )**– కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. తొలుత లక్ష్మీదేవి పల్లి మండలంలోని లక్ష్మీదేవిపల్లి, చాతకొండ క్రాస్ రోడ్లో నూతన బస్ షెల్టర్ ఉదయం 10–00 గంటలకు ప్రారంభించనున్నారు. అదేవిధంగా 10–15గం?లకు శ్రీరామచంద్ర డిగ్రీకళాశాలలో చేపట్టనున్న మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. 10–30గం?లకు ఇల్లందు క్రాస్ రోడ్, ఇల్లందు రోడ్డులో, పాల్వంచ రోడ్డులోని నూతన బస్ షెల్టర్స్ ను ప్రారంభించనున్నారు. అనంతరం కొత్తగూడెం లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో 11 గంటలకు సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయనున్నారు. మ?12–30గం౦ఎలకు సుజాతనగర్ తహశీల్దార్ కార్యాలయంలో సుజాతనగర్ మండల లబ్దిదరులకు కళ్యాణలక్ష్మి–షాధీముభారక్ చెక్కుల పంపిణీ చేయనున్నారు.

# ఆలయంలోకి దూసుకెళ్లిన లారీ

**ధ్వంసమైన దేవాలయం, ముగ్గురికి స్వల్ప గాయాలు**


**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** లారీ దేవాలయంలోకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాద ఘటన శు క్రవారం రాత్రి పెనుబల్లి మండలం లంకపల్లిలో చోటుచేసుకుంది. సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీ అదుపుతప్పి లంకపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కనే ఉన్న రా మా ల యం లో కి దూసుకెళ్లి లారీ బోల్తా పడింది. లారీ బీభత్సంతో రామాలయం పూర్తిగా ధ్వంసం అయింది. ప్రమాద సమాచారం అందుకున్న వియ్యం బంజర్ పోలీసులు, 108 సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనస్థలికి సహాయక చర్యలు చేపట్టారు. లారీ క్యాబిన్లో ఇరుక్కున్న లారీ డ్రైవర్ క్లీనర్ లను రక్షించారు. లారీ డ్రైవర్ శ్యాంసింగ్, క్లీనర్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ప్రమాద సమయంలో ఆలయంలో నిద్రిస్తున్న దివ్యాంగుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.108 సిబ్బంది పైలెట్ రామకృష్ణ, టెక్నీషియన్ అప్పారావు ప్రథమ చికిత్స అనంతరం బాధితులను 108 వాహనంలో సత్తుపల్లి, పెనుబల్లి ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. వీఎం బంజర ఎస్సై కే వెంకటేష్ ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

# సోమవారం తెలంగాణ భవన్కు రండి..

**యువ నేత కేటీఆర్ కు మద్దతు పలకండి..!**

**బీఆర్ఎస్ ముఖ్య నేతలకు ఎంపీ వద్దిరాజు పిలుపు**



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :** విచారణ పేరుతో తెలంగాణ ప్రభుత్వం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీ వేధించడానికి చేసే కుట్రలను విచ్చిన్నం చేస్తూ.. ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణ కు హాజరవుతున్న కేటీఆర్ కి మద్దతు పలుకుదాం. సోమవారం నాడు (16వ తేది) ఉదయం 9:00 గం.కు బీఆర్ఎస్ ముఖ్య నాయకులంతా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు చేరుకోగలరు. అక్కడి నుంచి ఏసీబీ హెడ్ క్వార్టర్స్ (బంజారాహిల్స్) వరకు ప్రదర్శనగా వెళ్లి కేటీఆర్ కి మద్దతు పలుకుదాం. మీ వద్దిరాజు రవిచంద్ర ఎం.పి రాజ్యసభ.

సూర్య
www.suryaa.com
ఆదివారం 15, జూన్, 2025

# మోడీ పాలనలోనే దేశం సుభిక్షం : పొనిశెట్టి వెంకటేశ్వర్లు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం పాల్వంచ పట్టణంలో బీజేపీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మోడీ 11 సంవత్సరాల పాలన మీద అయన మాట్లాడుతూ మోడీ పాలన లో దేశంలోని 4 కోట్ల పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టారని, 81 కోట్ల కుటుంబాలకు రేషన్ బియ్యం ఇస్తున్నారన్నారు. 55 కోట్ల ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకం క్రింద వైద్య సేవలు అందిస్తున్నారని, పీఎం –కిసాన్ పథకం క్రింద రైతులకు రూ 3.7 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చరాణి తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమాయోజన పథకం క్రింద రూ 1.75 లక్ష కోట్లు మంజూరు చేసారని,రైతులకు మద్దతు ధర 150శాతం పెంచారని వివరించారు. 490 కొత్త యూనివర్సిటీలు, 8100 కొత్త కాలేజిలు మంజూరు చేసారని, 1.6 కోట్ల యువతకు యుగ నైపుణ్యాలు అందించారని, దేశం అంతట 1.6 లక్షల స్టార్టప్ లు పెట్టారన్నారు.ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను తీర్చిదిద్దిరని, ప్రపంచం లోనే ఎతైన రైలు వంతెన చీనాబ్ వంతెన నిర్మాణం, 130 ప్రపంచ స్థాయి వందే భారత్ రైళ్లు అదేవిధంగా అమృత్ భారత్ రైల్వే పథకం క్రింద 1300 రేల్వే స్టేషన్ల పునరాభివృద్ధి చేసరూని పేర్కొన్నారు. కేంద్ర పథకాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారి బొమ్మలు వేసుకొని ప్రచారం చేసుకుంటుందని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడ డబుల్ ఇంజెన్ సర్కార్ రావాలని ప్రజలు కోరు కుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు, దాసరి రమేష్,సర్దార్ సురేష్ ,బత్తుల వెంకటేశ్వర్లు, భట్టు నరేష్, గుండు రాజు,మాదారపు లక్ష్మణ్, మాలోత్ ప్రశాంత్,కేసరి గిరి గౌడ్, ఎస్ కే నాగూర్ మీరా, మోహన్ రావు, కిట్టు, విజయ్, రాంబాబు, శేఖర్, రమేష్, రుద్ర, కిరణ్, సత్యంలు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ పాఠశాల ప్రారంభోత్సవమని కొండంత రాగం తీసి బోర్లా పడ్డ సింగరేణి యాజమాన్యం

### రాజకీయ నాయకుల పెత్తనం వల్ల వాయిదా పడ్డ పాఠశాల ప్రారంభోత్సవం

### గుర్తింపు సంఘాన్ని అవమానించిన యాజమాన్యం

### యాజమాన్యం తప్పును సరిచేసుకోవాలని ఏఐటియూసి డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్):** సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటింయూసి) సింగరేణి ప్రాంతాలలో సి బి ఎస్ ఇ విద్యను కార్మికుల పిల్లలకు అందించేలా చూస్తామని ఎన్నికల మానిఫెస్టోలో పెట్టి, ఎన్నికల్లో గెలిచిన అనంతరం యాజమాన్యంతో మాట్లాడగా, ఆర్జి–2 ఏరియా లో ప్రయోగాత్మకంగా తొలి దశ పాఠశాలకు జూన్ 13వ తేది ప్రారంబించడానికి యాజమాన్యం అంగీకరించిందని, కానీ అట్టి ప్రారంభోత్సవానికి రాజకీయ రంగు పులిమి మంత్రులను ఇతర ప్రజాప్రతినిధులను పిలిచి ఆహ్వానాన్ని తయారు చేసి, సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలలో గెలిచిన ఏఐటియూసి నాయకుల పేర్లను కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పాటించకుండా ఆహ్వాన పత్రికల్లో ఎక్కడో చివర వ్రాయడం యాజమాన్య నిర్లక్ష్య స్వభావానికి అద్దం పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి ఈరోజు శేషగిరి భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో దుయ్యబట్టారు. పాఠశాల ప్రారంభోత్సవమని ఎంతో గొప్పగా ప్రచారం చేసి లక్షలకొద్ది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, రాజకీయ నాయకుల మధ్య విభేదాల వల్ల ఈ కార్యక్రమాన్ని నిలిపి వేయడం ఎంతవరకు సభబని, సింగరేణి యాజమాన్యం రాజకీయ నాయకుల మెప్పు కోసం ఎందుకు అత్యుత్సాహం ప్రదర్శించి ఈ కార్యక్రమాన్ని వారిచేతిలో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో వారు కార్మికులకు సమాధానం చెప్పాలన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా సింగరేణి యాజమాన్యం తమ మెప్పు కోసం సింగరేణి కార్యక్రమాలను పూర్తిగా మంత్రులతో చేయించడం సబబు కాదని, సింగరేణి లో రాజకీయ జోక్యం ఎక్కువయ్యిందని వారు అన్నారు. సంస్థలో పారిశ్రామిక శాంతి, అభివృద్ధి మరియు ఉత్పత్తి కై ఎన్నికలు నిర్వహించిన యాజమాన్యం, గెలిచిన గుర్తింపు సంఘానికి ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రికల్లో పేర్లు ముద్రించడంలో ప్రాధాన్యత ఇవ్వకుండా ఎక్కడో చివరన మొక్కుబడి గా వ్రాయడం సరైంది కాదని, సింగరేణి కి సంబందించిన కార్యక్రమాలను, ప్రారంభోత్సవాలను సింగరేణి యాజమాన్యమే అంతర్గతంగా గుర్తింపు సంఘాన్ని కలుపుకొని నిర్వహించాలని, సి బి ఎస్ ఇ పాఠశాల ను వెంటనే ప్రారంభించి సింగరేణి కార్మికుల పిల్లలకు అసౌకర్యం కలగకుండా చూడాలని పదేళ్లుగా కుప్పలు తెప్పలుగా పేరుకు పోయిన కార్మికుల సమస్యల మీధ, కొత్త బొగ్గు బావుల మీద, సింగరేణి కి రావాల్సిన సుమారు రూ 37 వేల కోట్ల బకాయిల మీద ధృష్టి సారించాలని వంగ వెంకట్, వీరస్వామి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇక ముందు సింగరేణి యాజమాన్యం పద్ధతి ప్రకారం అధికారిక కార్యక్రమాలను నిర్వహించాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కేజిఎం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున రావు, కేజిఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, మాచర్ల శ్రీను, బండారు మల్లయ్య, గోపి, ఎస్. నాగేశ్వర్ రావు, సందేబోయిన శ్రీను, కె. రవీందర్, హుమాయూన్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలను ప్రోత్సహించడం సంతోషంగా ఉంది

### ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

### ముగిసిన సమ్మర్ క్యాంప్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పిల్లల సమ్మర్ క్యాంప్ శనివారం విజయవంతంగా పూర్తి అయింది.ఈ సందర్భంగా రామవరం కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంపు అథ్లెటిక్స్ లో పాల్గొన్న పిల్లలకు కోచ్ రియాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో రామవరం ప్రముఖ వ్యాపారస్తులు నజీర్ (నజీర్ క్లాత్ స్టోర్), జాకీర్(కిరాణం),సుభాష్‌ల ప్రోత్సాహంతో టీషర్ట్ లు స్పాన్సర్ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మోటార్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్(సి.ఐ)సుధాకర్‌రావులు హాజరై అథ్లెటిక్స్ పిల్లలందరికీ టీ షర్టు అందజేశారు.ఈ సందర్భంగా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా గ్రామాలలో పిల్లలకు సమ్మర్ క్యాంపు ద్వారా కోచింగ్ ఇచ్చిప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొత్తగూడెం, రామవరం ఏరియాలోనే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారని దీనికి కృషి చేసిన సీనియర్ కోచ్ మల్లికార్జున్, జూనియర్ కోచ్ రియాజ్ పాష ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా ఎం.డి.అబ్దుల్ సత్తార్ పాష వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ మహీదర్, న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ బాబ్జి, మాటపర్తి రమేష్, సిపిఐ మాజీ ఫ్లోర్ లీడర్ జమలయ్య, మాజీ కౌన్సిలర్ పద్మ, వెంకటేశ్వర్లు, ప్రముఖులు నాయకులు ఎండి నజీర్, జానీ పాష, హరి సింగ్, దోమ్మేటి నాగేశ్వరరావు, హఫీజుద్దీన్, కరీం పాష, మహమ్మద్ ముస్తఫా, ఎండి మజీద్, ఎండి జావిద్, ఎండి రహాన్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# వీల్ ట్రాక్టర్లు రోడ్డుపై నడిపితే కఠిన చర్యలు- ఎంపీడీవో రవీంద్ర రెడ్డి



**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** వ్యవసాయ పనులు మొదలవుతున్న నేపథ్యంలో వీల్ ట్రాక్టర్లు రోడ్లపై నడిపి రోడ్లు గుంతలుగా ఏర్పడడానికి పాల్పడుతున్న వారికి చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి రైతులకు సూచించారు.ఈ క్రమంలోనే మండలంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇనుప చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపై నడపకుండా రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ దిశలోనే రహదారులను కాపాడుకోవటం మనందరి బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసే రహదారులను పాడవకుండా చూడటం ప్రజలందరి కర్తవ్యం అని అన్నారు. రైతులందరూ తమ బాధ్యతను గుర్తించి ఇనుప చక్రాల తో ట్రాక్టర్లను నడిపి రోడ్లు గుంతల మయంగా మారకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.

# డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా)గా బాధ్యతల స్వీకరించిన గౌతమ్ పొట్రు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ లో డైరెక్టర్ పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్ (పా)గా నియమితులైన గౌతమ్ పొట్రు శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అదనపు బాధ్యతగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సీఎండీ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సంస్థ డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్. డి. ఎం. సుభాని, జీఎం మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాగ సీతారాములుని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చుంచుపల్లి, సూర్య(మేజర్న్యూస్)–** మండలపరిధిలోని ధన్బాద్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన నాగ సీతారాములు ని శనివారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు జేమ్స్ సునీల్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు చేస్తున్న కృషిని గుర్తించిన కాంగ్రెస్ అగ్ర నాయకత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే , సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మంత్రులు ,పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు లకు కృత్తతలు తెలిపారు. నియోజకవర్గంలోనే కాక జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి ఆయనకు నామినేట్ పదవి ఇవ్వాలన్నారు. యాదవ వర్గానికి చెందిన సీతారాములకు ఇవ్వడం వల్ల బీసీలకు సమన్యాయం చేసినట్టు అయిందన్నారు. ఒకే పార్టీ ఒకే సిద్ధాంతాన్ని నమ్మిన అయన ఎన్ని ఒడిదడుగులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీ మారకుండా కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని తానై పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. అదేవిధంగా కరోనా కష్ట సమయంలో కూడా కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్, శ్రీరాములు, సీతారాములు, నాగరాజు, కీర్తి కుమార్, సూరిబాబు, నరేష్, పౌల్ రాజ్, శ్రీరాములు, రవి, భూక్య శ్రీదేవి నాయక్, నాగ, సౌజన్య, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖాకీ చొక్కాల పంపిణీ





**ఆటో డ్రైవర్లకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్**

**సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**పాల్గొన్న ఐఎన్ టీయూసీ నేతలు, కాంగ్రెస్ శ్రేణులు**

**నగరంలోని వివిధ అడ్డాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు**

ఖమ్మం: ఆటో డ్రైవర్లకు యూనిఫాం కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఆర్థిక తోడ్పాటుతో ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. ఈ క్రమంలో నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పలువురు ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం పంపిణీ చేశారు. పలు అడ్డాలకు సంబంధించి ఐఎన్ టీయూసీ నుంచి అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు తరలిరాగా.. వారందరికీ ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్ లతో కలిసి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో ఇస్తున్న వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. కార్మికులు, కర్షకుల కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ నాయకులు పాల్వంచ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు అడ్డాల నుంచి ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీచౌక్ షిర్డీ సాయి బాబా మందిరం 15వ గురుపౌర్ణమి వేడుకల ఆహ్వాన శుభ పత్రికలు ఆవిష్కరణ



ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ షిర్డీ సాయి బాబా మందిరం 15వ గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన శుభ పత్రికలను శనివారం ఆవిష్కరించారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని 30-06-2025 సోమవారం ప్రారంభమై 10-07-2025 గురువారం వరకు బాబా వారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు , అభిషేకాలు , భజన కార్యక్రమాలు ఉంటాయని మందిర చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అరవపల్లి నిరంజన్ , కురివెళ్ల జగన్మోహన్రావు , ఉమేష్ , నూనె శ్రీను , రంగా ఆనంద్ , పవన్ , తీర్థాల శీను , ఎం సీ గుప్తా , రంగ సీతయ్య , కిరణ్ పూజారి తదితరులు పాల్గొన్నారు .

## వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**"ప్రతీ అడుగు పచ్చదనం" చేయాలి**

**45 లక్షల మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలి**

**నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో 60 చెరువుల నిర్మాణం పూర్తి**

**హైదరాబాద్ కు సమీపంలో బొగ్గు విక్రయ కేంద్రంఏర్పాటుకు యోచన**

**సీ ఎండీ ఎన్. బలరామ్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ "ప్రతీ అడుగు పచ్చదనం" నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతుందని, దీనిలో అధికారులు, ఉద్యోగులు, స్థానికులు అందరూ పాల్గొనేలా ప్రత్యేక చొరవ చూపాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ ఆదేశించారు. శనివారం ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో వివిధ అంశాల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా 675 హెక్టార్లలో 45 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దీనిని విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనన్ని మొక్కలు నాటే విధంగా చొరవ చూపాలని కోరారు. "నీటి బిందువు జలసింధువు" కార్యక్రమంలో భాగంగా మొత్తం 62 మినీ చెరువుల నిర్మాణంలో ఇప్పటికే 60 చెరువులు పూర్తవడం సంతోషకరమని, మిగిలిన చెరువులు కూడా మరో వారం లోపు పూర్తి చేయాలన్నారు. సింగరేణి వ్యాప్తంగా సమీప గ్రామాల్లో 43 చెరువుల్లో మట్టి పూడికలు తీయాలని నిర్ణయించామని, వీటిలో ఇప్పటికి కేవలం నాలుగు మాత్రమే పూర్తయ్యాయి. కనుక మిగిలినవి త్వరగా పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించడం కోసం ఇకపై సింగరేణి సంస్థ నుండి జి 14, జి 15 గ్రేడు గల బొగ్గు రవాణాను పూర్తిగా నిలిపివేయాలని, దానికి బదులు జి 13 గ్రేడ్ బొగ్గును సరఫరా చేయటానికి తగు ఏర్పాటు చేయాలని జనరల్ మేనేజర్లను ఆదేశించారు. చిన్న తరహా పరిశ్రమల వారు తమకు కావలసిన తక్కువ మోతాదు బొగ్గును సింగరేణి ఏరియాలకు వచ్చి తీసుకువెళ్లడం అంత వెసులుబాటు కావడం లేదని గమనించబడిందని, వీరి సౌకర్యం కోసం హైదరాబాదుకు సమీపంలో ఒక బొగ్గు విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులని ఆదేశించారు.భూపాలపల్లి ఏరియాలోని భూగర్భ గనులలో సాండ్ స్టోయింగ్ కోసం గోదావరి నది నుండి ఇసుక సేకరణకు గాను వెంటనే క్వారీ ఏర్పాటుకు అనుమతులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎండి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం సుభాని, జనరల్ మేనేజర్ సిపిపి ఏ. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి. రాజశేఖర్ రావు, కార్పొరేట్ నుండి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, ఏరియాల్లోని జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే ధైర్యం చేయటం లేదు



**ఇందిరమ్మ ఇళ్ల ను కాంగ్రెస్ వారికి కట్టబెడుతున్నారు**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో పరిపాలన చేతకాకపోతే సీఎం రేవంత్ రెడ్డి పదవీ నుంచి దిగిపోవాలని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు సూచించారు.మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని అన్నారు.సీఎం రేవంత్రెడ్డి మంత్రులకు సఖ్యత లేదన్నారు.ఎవరికి వారే పొంతన లేని వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించే ధైర్యం ను కాంగ్రెస్ చేయటం లేదని అన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ నాయకులు – అవినీతి కి పాల్పడుతున్నారని ఆరోపించారు.గల్లీ నుంచి ఢిల్లీ వరకు పూరిగా అవినీతిమయంగా మారిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను కేవలం కాంగ్రెస్ నాయకులకు కట్టబెడుతున్నారని అన్నారు. అమ్ములు కానీ హామీలు ఇచ్చి అమలు చేయలేకపోతున్నారని అన్నారు. సీఎం నిధుల సమీకరణపై ఏలవంగా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో చూసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా పోయిందని అన్నారు. కక్షలు కమీషలతో రాష్ట్రంను అవినీతిమయంగా మార్చారని అన్నారు. 11 ఏళ్లు పాటు పాలన సాగిస్తున్న మోడీ సుస్థిర పాలనను అందించారని అన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలకు అందాల్సిన నిధులను దారి మళ్లించి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కమిషన్ లు పొందారని అన్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.అనంతరం నేలకొండపల్లిలో 11 ఏళ్ల పాలన సందర్భంగా మొక్కలు నాటారు. అభివృద్ధి ఫలాలకు సంబంధించిన కరపత్రమును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోటి హనుమంతరావు,బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,షర్ఫుద్దీన్,మన్నె కృష్ణారావు,భువనాసి దుర్గాప్రసాద్,గోవిందరావు సూరేపల్లి జ్ఞాన రత్నం, కందరబోయిన వెంకటరమణ,తంగెళ్ల సతీష్,కొండ హర్ష తదితరులు పాల్గొన్నారు.

